W W W.EPAPER.MAHADAILY.COM
# మహా పత్రిక


ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
16-12-2025


04

## సిపిఐతోనే గ్రామీణాభివృద్ధి సమస్యల పరిష్కారం

కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులతోనే గ్రామీణాభివృద్ధి సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమ వారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని అశోక్ నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, సీతారాంపురం, వేపలగడ్డ, లాలు తండా, రేగళ్ల, గ్రామ పంచాయతీలో అయన విస్తృతంగా పర్యటించారు.


08

## కాకర్ల రేవతి విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీ

మూడవ విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారం సోమవారం చివరి రోజు కావడంతో మండల పరిధిలోని గంగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాకర్ల రేవతి విజయాన్ని కాంక్షిస్తూ మండల కాంగ్రెస్ యువ నాయకులు దాసరి మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 600 మందితో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు.


03

## అశ్వారావుపేట మండలంలో కాంగ్రెస్ హవా

అశ్వారావుపేట మండలంలో జరిగిన పంచాయతీ ఎన్నికలు రాజకీయంగా స్పష్టమైన సంకేతాలను ఇచ్చాయి. మొత్తం 27 పంచాయతీల్లో 16 చోట్ల కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ద్వారా మండల స్థాయిలో ఆధిపత్యాన్ని సాధించింది. ముఖ్యంగా ఆసుపాక, వినాయకపురం, నారాయణపురం వంటి కీలక గ్రామాల్లో కాంగ్రెస్ గెలుపు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.


06

## కాంగ్రెస్ విజయంతోనే గ్రామాల అభివృద్ధి

కాంగ్రెస్‌తోనే గ్రామపంచాయతీ అభివృద్ధి సాధ్యమని వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ అన్నారు. సోమ వారం కారేపల్లి మండలంలో కాంగ్రెస్ సర్పంచుల అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.




05

# రేపే తుది ఘట్టం..!

## మూడో విడత పంచాయతీ పోరుకు సర్వం సిద్ధం..

- ఏడు మండలాల్లో 485 మంది సర్పంచ్ అభ్యర్థులు
- సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా
- సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన భద్రత
- ఓటు వేయనున్న 2.44 లక్షల మంది

ఖమ్మం బ్యూరో మహా

ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల కోలాహలం తుది దశకు చేరుకుంది. ఇప్పటికే రెండు విడతలు విజయవంతంగా పూర్తికాగా.. ఈ నెల 17న జరగనున్న మూడవ విడత ఎన్నికలకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేసింది. ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి తదితర ఏడు మండలాల్లోని గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ.. భారీ బందోబస్తు నడుమ ఓటింగ్ నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది.

- జిల్లాలో మూడవ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం పూర్తి సన్నద్ధమైంది. ఈ నెల 17న ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూర్, సింగరేణి మండలాల పరిధిలో ఓటింగ్ జరగనుంది.
- ఈ ఏడు మండలాల్లో మొత్తం 191 గ్రామ పంచాయతీలు, 1742 వార్డులు ఉన్నాయి. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం బరిలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను అధికారులు ఖరారు చేశారు.
- మూడవ విడతలో 22 గ్రామ పంచాయతీలు, 361 వార్డు లు ఏకగ్రీవం కావడం గమనా ర్హం. ఒక గ్రామ పంచాయ తీకి, 9 వార్డులకు నామి నేషన్లు దాఖలు కాలేదు.
- మిగిలిన 168 గ్రామ పంచాయతీ స్థానాలకు గాను 485 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా.. 1372 వార్డు స్థానాలకు 3369 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.
- ఎన్నికల నిర్వహణ కోసం 2091 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయడంతో పాటు.. విధుల్లో పాల్గొనేందుకు 2092 మంది పోలింగ్ అధికారులు, 2637 మంది ఇతర సిబ్బందిని (ఓపీఓ) నియమించారు.



FOLLOW: @ANNTELUGU
16-12-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి



మణుగూరు, మహా : స్వాతంత్ర సమరయోధులు, ఆంధ్ర రాష్ట్ర సాధకులు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం మణుగూరు పట్టణం వాసవి నగర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. వాసవి క్లబ్, వనితా వైభవం అధ్యక్షులు శ్యామ్, అంజలి దంపతులు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం చేసిన త్యాగాలు, సేవలను వారు స్మరించుకున్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పుర ప్రముఖులు దోసపాటి నాగేశ్వరరావు, వాసవీ క్లబ్ ప్రతినిధులు కడవెండి విశ్వనాథ గుప్తా, బండారు నరసింహరావు, చిటూరు శేషుబాబు, మోహన్‌రావు, స్వరాజ్యం, ఇందుమతి తదితరులు పాల్గొని అమరజీవికి నివాళులు అర్పించారు.

## నైపుణ్యతతో విజయాలు సొంతం



ఖమ్మం,మహా: విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యతను పెంచు కుంటే జీవితంలో విజయాలు సొంతం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పోలేపల్లి షిరిడి సాయినాథ్ నగర్ భద్రాద్రి కాలనీలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఇన్నోవేషన్ అండ్ స్కిల్ సెంటర్ ను ప్రారంభించి, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ఫౌండేషన్ డే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అత్యున్నత విద్యను ప్రభుత్వ రంగంలో అందించే సంస్థలుగా కేంద్రీయ విద్యాలయాలకు మంచి పేరు ఉందని, కేంద్రీయ విద్యాలయాలలో అడ్మిషన్ల కొరకు కలెక్టర్ గా తనకు అనేక దరఖాస్తులు వస్తాయని, ఈ విద్యాలయంలో చదవాలని బయట మంచి డిమాండ్ ఉందని అన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలు



ఖమ్మం, మహా: మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 63 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు పోలీసు బలగాలను మోహరించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ తెలిపారు. మూడో విడత పోలింగ్ లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, ప్రశాంత వాతావరణంలో పోలింగ్, ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టామని, మద్యం, డబ్బులు, కానుకల పంపిణీపై ప్రత్యేక బృందాలు దృష్టి సారించాయన్నారు. పౌరులు సమన్వయం పాటించి నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. ఎన్నికలకు ఎక్కడైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ గా మహేష్



నేలకొండపల్లి, మహా : స్థానిక మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ గా మద్దినేని మహేష్ ను ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన పోలింగ్ అనంతరం జరిగిన నూతన పాలకవర్గం సమావేశంలో ఉప సర్పంచ్ ఎన్నికలో వివిధ కారణాల వలన నిలిచిన ఎన్నికను సోమవారం నిర్వహించారు. రిటర్నింగ్ అధికారుల సమక్షంలో జరిగిన పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక లో టీడీపీ కి చెందిన 10 వ వార్డు సభ్యులు మద్దినేని మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, స్వతంత్రులు బలపరిచారు. ఈ సందర్భంగా ఆయన ను సర్పంచ్ వెంకటలక్ష్మి, టీడీపీ నాయకులు పావులూరి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్ తో పాటు పలువురు అభినందించారు. మండలం లోని గువ్వలగూడెం లో బీఆర్ఎస్-కాంగ్రెస్ పొత్తులో బీఆర్ఎస్ కు చెందిన మన్నె రమేష్ ను ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు. అదే విధంగా మంగాపురంతండా లో 8 వ వార్డు కు చెందిన డి.నాగరాజు ను ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నారు. ఆయన ను సర్పంచ్ దీరావత్ ఆశోక్రాణి, దీరావత్ రాధాకృష్ణమూర్తి తదితరులు అభినందించారు.

# సమితి సింగారంలో.. సమస్యల సవాల్

### నూతన పాలకవర్గానికి పరీక్ష... ఏళ్లుగా తిష్ట వేసిన మౌలిక వసతుల సమస్యలు





మణుగూరు, మహా : మణుగూరు మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ సమితి సింగారం నూతన పాలకవర్గాన్ని సమస్యలే స్వాగతిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా పంచాయతీలో పాత సమస్యలు పరిష్కారం కాకపోగా, కొత్త సమస్యలు కూడా తోడవడంతో నూతన సర్పంచ్ కలబోయిన మాధవరావుతో పాటు పాలకవర్గ సభ్యుల ముందుకు గట్టి సవాళ్లు వచ్చి చేరాయి. అంతర్గత రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, మంచినీరు వంటి మౌలిక సమస్యలు పలు ప్రాంతాల్లో తిష్ట వేసి కూర్చున్నాయి.

### ప్రధాన రహదారి విస్తరణే పెద్ద తలనొప్పి

మణుగూరు పట్టణం నుంచి సమితి సింగారం మీదుగా పీవీ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి విస్తరణ సమస్య దశాబ్ద కాలంగా నలుగుతోంది. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో ఎట్టకేలకు రోడ్డు విస్తరణ, మధ్యలో డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభమైనప్పటికీ.. అవి నత్తనడకన సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై గతంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేపై తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. పనులు ఎప్పుడు పూర్తవుతాయన్న ప్రశ్నకు ఇప్పటికీ స్పష్టత లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక రహదారి విస్తరణ పేరుతో ఏళ్ల తరబడి ఉన్న భారీ వృక్షాలను తొలగించడంపై పర్యావరణ ప్రేమికులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. దీనికి బాధ్యులెవరో చెప్పలేక మౌనంగా ఉండిపోయారన్న అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. నిర్మాణ పనుల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు నేపథ్యంలో ఈ సమస్యకు తొలి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు సూచిస్తున్నారు.

### వెంటాడుతున్న మౌలిక సమస్యలు..

పంచాయతీ పరిధిలోని పలు కాలనీలకు ఇప్పటికీ సరైన అంతర్గత రహదారులు లేవు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, ప్రధాన రహదారితో పాటు అనేక వీధుల్లో కాలువలు నిర్మించకపోవడం పెద్ద సమస్యగా మారింది. వీధి దీపాల కొరత కూడా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. వర్షాకాలంలో సంతసింగారం మసీదు ప్రాంతం లోతట్టు ప్రాంతం కావడంతో వరదనీరు ఇళ్లలోకి చేరడం సర్వసాధారణమైందని, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని ఆ ప్రాంత ప్రజలు ఏళ్ళుగా డిమాండ్ చేస్తున్నారు.

### పాత బకాయిల భారం..

సమితి సింగారం పంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు పెద్ద ఎత్తున పెండింగ్‌లో ఉన్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి నల్ల కార్యక్రమంలో ఏర్పాటు చేసిన మంచినీటి పంపుల బిల్లులు ఇంకా చెల్లింపులు కాకపోవడంతో, కొత్తగా పంపుల ఏర్పాటు కూడా సమస్యగా మారే పరిస్థితి కనిపిస్తోంది.

### పారిశుద్ధ్యం.. వీధి దీపాల కొరత..

సమితి సింగారంలో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉందనే చెప్పాలి. పంచాయతీ వ్యాప్తంగా చెత్తకుండీలు లేకపోవడంతో ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడే చెత్త వేయడం పరిపాటిగా మారింది. సుమారు 11 వేలకు పైగా ఓటర్లు ఉన్న ఈ పంచాయతీలో స్థానిక జనాభా దాదాపు 40 వేల పైచిలుకే ఉంటున్నట్లు సమాచారం. అయితే జనాభాకు తగినట్లుగా ట్రాక్టర్లు, రిక్షాలు, పారిశుద్ధ్య సిబ్బంది సరిపడా లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. మొత్తంగా ప్రధాన మౌలిక సమస్యలను ఎంత వేగంగా పరిష్కరిస్తారన్నదానిపైనే నూతన సర్పంచ్ కలబోయిన మాధవరావు నేతృత్వంలోని పాలకవర్గంపై ప్రజల ఆదరణ ఆధారపడి ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి చూపితే ప్రజాభిమానం దక్కుతుందా.. లేక నిర్లక్ష్యంతో ఆగ్రహాన్ని ఎదుర్కొంటారా అన్నది వేచి చూడాల్సిందే.

## ఓటరు మహాశయులకు ధన్యవాదాలు



నేలకొండపల్లి, మహా: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించిన ఓటరు మహాశయులకు భైరవునిపల్లి గ్రామ నూతన సర్పంచ్ గుండపునేని లక్ష్మణరావు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాబివృకి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానన్నారు. తన విజయం భైరవునిపల్లి గ్రామ ప్రజల విజయమన్నారు. తర తమ భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామన్నారు.

## 2013 నుండి ప్రజా క్షేత్రంలోనే..



దమ్మపేట ,మహా: ప్రజా క్షేత్రంలో ఉంటూ ,నిత్యం ప్రజల సమస్యలపై స్పందిస్తూ పలువురి అభిమానాన్ని పొందడం అందరికీ సాధ్యపడే ఆశామాషీ వ్యవహారం కాదు. కానీ అటువంటి అరుదైన అవకాశం మారుమూల పల్లెగ్రామ పంచాయతీ లో లభించడం నిజంగా గొప్ప సంఘటన గానే చెప్పుకోవచ్చు. ఇదే నేపద్యంలో మండలం పరిదిలో ని పెద్దగొల్లగూడెం పంచాయతీ సర్పంచ్ గా విజయకేతనం ఎగురవేసిన యాట్ల రామదాసు తన కుటుంబ నేపథ్యం మొత్తం 2013నుండి ప్రజా క్షేత్రంలోనే ఉందంటూ తన ఆనందాన్ని మహా ప్రతినిదితో పంచుకున్నారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి పై ఏకంగా 97 ఓట్ల మెజారిటీ సాదించి విజయ కేతనం ఎగురవేశారు. 2013లో మొదటి సారిగా సర్పంచ్ పదవి చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఆయన కుటుంబం ప్రజాక్షేత్రంలోనే నిమగ్నమయ్యారు.

మహా పత్రిక
ANN తెలుగు

# పవిత్రం కాదు.. పరమ విషం

- తెలుగు రాష్ట్రాల్లో 'కల్తీ నెయ్యి' మాఫియా దందా!
- తిరుమల లడ్డూ నుంచి సికింద్రాబాద్ టిఫిన్ దాకా.. కల్తీ కోరల్లో రెండు రాష్ట్రాలు
- ఆవు నెయ్యి ముసుగులో జంతువుల కొవ్వు, డాల్డా దందా
- రూ.200 పెట్టుబడితో రూ.600 దోపిడీ.. కల్తీగాళ్ల నయా స్కెచ్






**ఖమ్మం బ్యూరో, మహా:** మన వంటింట్లో వాడే నెయ్యి అమృతం అనుకుంటే పొరపాటే. దైవ కార్యాలకు వాడే పవిత్రమైన నెయ్యిలోనూ అపవిత్రం చేరిపోయింది. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్.. రెండు రాష్ట్రాలను ఇప్పుడు 'కల్తీ నెయ్యి' భూతం భయపెడుతోంది. మొన్నటికి మొన్న ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల లడ్డూ ప్రసాదంలోనే కల్తీ నెయ్యి ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, తాజాగా హైదరాబాద్ నడిబొడ్డున మరో కల్తీ గుట్టు రట్టయింది. ఖమ్మం, విజయవాడ, తిరుపతి, హైదరాబాద్.. ఇలా ఊరూ వాడా తేడా లేకుండా విషాన్ని విక్రయిస్తున్న మాఫియా ఆగడాలపై ప్రత్యేక కథనం. తెలుగు రాష్ట్రాలు: రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజల ఆరోగ్యం ఇప్పుడు ప్రమాదపుటంచున ఉంది. మనం ఎంతో ఇష్టంగా తినే స్వీట్లు, పిల్లలకు బలవర్ధకమని పెట్టే నెయ్యి అన్నం, హోటల్ లో తినే నేతి ఇడ్లీ.. ఇవన్నీ ఇప్పుడు సందేహంలో పడ్డాయి. తాజాగా హైదరాబాద్ నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు సికింద్రాబాద్ లో జరిపిన దాడిలో బయటపడిన విషయాలు సభ్య సమాజాన్ని నివ్వెరపోయేలా చేశాయి. అన్నమలై అనే వ్యాపారి కేవలం లాభాల కోసం ప్రజల ప్రాణాలతో ఎలా చెలగాటమాడుతున్నాడో చూస్తే, అసలు మనం తింటున్నది ఆహారమేనా అనే అనుమానం కలగకమానదు. ఈ కల్తీ నెయ్యి దందా ఇప్పుడు కేవలం హైదరాబాద్ నగరానికే పరిమితం కాలేదు. దీని వేళ్లు రెండు రాష్ట్రాల వ్యాప్తంగా బలంగా పాతుకుపోయాయి. ఆంధ్రప్రదేశ్ లోని తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిన నెయ్యి వాడారన్న ఆరోపణలు కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా, కల్తీ మాఫియా ఎంతలా తెగబడిందో కళ్లకు కట్టింది. అటు పవిత్ర పుణ్యక్షేత్రం నుండి ఇటు సామాన్యుడు తినే రోడ్డు పక్కన టిఫిన్ సెంటర్ వరకు ఈ నకిలీ నెయ్యి చాపకింద నీరులా విస్తరించింది. తెలంగాణలోని ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లోనూ ఇటీవల అధికారులు జరిపిన దాడుల్లో పామాయిల్, డాల్డాలతో తయారు చేసిన నకిలీ నెయ్యి నిల్వలు బయటపడటం ఆందోళన కలిగిస్తోంది. వ్యాపారులు అసలు ఆవు నెయ్యి జోలికి వెళ్లకుండానే, కేవలం రసాయనాలతో మాయ చేస్తున్నారు. పామాయిల్, డాల్డా, జంతువుల కొవ్వు మిశ్రమానికి ప్రమాదకరమైన సింథటిక్ రంగులు, ఘాటైన వాసన వచ్చే 'గీ ఎసెన్స్' కలిపి అచ్చం స్వచ్ఛమైన నెయ్యిలా భ్రమింపజేస్తున్నారు. కేవలం రూ.150 నుండి రూ.200 ఖర్చుతో తయారయ్యే ఈ విషపూరిత మిశ్రమాన్ని, ఆకర్షణీయమైన ప్యాకెట్లలో నింపి బ్రాండెడ్ నెయ్యి పేరుతో రూ.600 నుండి రూ.1000 వరకు విక్రయిస్తూ ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారు. ఈ కృత్రిమ నెయ్యిని నిరంతరం వాడటం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్, జీర్ణకోశ వ్యాధులు వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. లాభార్జనే ధ్యేయంగా నడుస్తున్న ఈ మాఫియాపై పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. అయినప్పటికీ, ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మారుమూల ప్రాంతాల్లో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. తక్కువ ధరకు వస్తుందని ఆశపడి రోడ్డు పక్కన, నమ్మకం లేని చోట లూజ్ నెయ్యిని కొనుగోలు చేయవద్దని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, కల్తీని గమనిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. లేదంటే ఈ 'తెల్లటి విషం' మన ఊపిరి తీయడం ఖాయంగా కనిపిస్తోంది.



## అశ్వారావుపేట మండలంలో కాంగ్రెస్ హవా

**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట మండలంలో జరిగిన పంచాయతీ ఎన్నికలు రాజకీయంగా స్పష్టమైన సంకేతాలను ఇచ్చాయి. మొత్తం 27 పంచాయతీల్లో 16 చోట్ల కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ద్వారా మండల స్థాయిలో ఆధిపత్యాన్ని సాధించింది. ముఖ్యంగా ఆసుపాక, వినాయకపురం, నారాయణపురం వంటి కీలక గ్రామాల్లో కాంగ్రెస్ గెలుపు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. బిఆర్ఎస్ 7 పంచాయతీల్లో విజయం సాధించినప్పటికీ, గతంతో పోలిస్తే పరిమిత స్థాయిలోనే నిలిచింది. కమ్యూనిస్టు భావజాలానికి చెందిన పార్టీలకు మూడు పంచాయతీల్లో మద్దతు లభించడం కొన్ని గ్రామాల్లో సిద్ధాంత రాజకీయాలకు ఇంకా ఆదరణ ఉందని సూచిస్తోంది. ఆదివాసీ పార్టీ ఒక పంచాయతీని ఏకగ్రీవంగా గెలుచుకోవడం స్థానిక సామాజిక సమీకరణల ప్రభావాన్ని తెలియజేస్తోంది. మొత్తంగా ఈ ఎన్నికల ఫలితాలు గ్రామస్థాయిలో వ్యక్తిగత నమ్మకం, పనితీరు, పరిచయానికి ప్రజలు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు స్పష్టంగా చూపుతున్నాయి. ప్రజలు ఇచ్చిన తీర్పుకు తగిన విధంగా అభివృద్ధి, పారదర్శక పాలన దిశగా కొత్త సర్పంచులు పనిచేయాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## లక్ష్మీదేవిపల్లిలో శ్రావణి ముమ్మర ప్రచారం



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** గ్రామ పంచాయతీ ఎన్నికల చివరి ఘట్టంలో భాగంగా మూడో విడత ఎన్నికల ప్రచారం సోమవారంతో ముగిసింది. చివరి రోజు అభ్యర్థులు హోరా హోరీగా ప్రచారం చేశారు. లక్ష్మీదేవిపల్లి గ్రామ పంచాయతీలో డప్పులు వాయిస్తూ చివరి రోజు ప్రచారం హోరెత్తి సాయంత్రం 6గంటల తర్వాత ముగిసింది. సౌండ్ మూగబోయింది. భద్రాద్రి జిల్లా లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న శ్రావణి ప్రధాన రాజకీయ పార్టీలకు ధీటుగా పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం నిర్వహించారు. మైకులు, వాహనాలు, మందీ మార్బలం లేకుండా నిరాడంబరంగా ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి కొత్త వారికి అవకాశం ఇవ్వాలనీ, విద్యావంతురాలిగా తనకు ఈ ఒక్క అవకాశం ఇచ్చి చూడండీ అంటూ ఓటర్లను అభ్యర్థించారు.

## సింగరేణి ఆధ్వర్యంలో భద్రతా పక్షోత్సవాలు




**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** సింగరేణి కార్పొరేట్ ప్రధాన ఆసుపత్రిలో వార్షిక భద్రతా పక్షోత్సవాల కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగుల్లో భద్రతా అవగాహన ఆరోగ్య అప్రమత్తత ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎంఓ రమేష్ బాబు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, కార్పొరేట్ డిజియం(ఐటీ)హరిశంకర్ రావు, డాక్టర్ పి.శేషగిరి రావు, డాక్టర్ ఉష, అవినాష్, ఇతర హాస్పిటల్ డాక్టర్లు, వైద్య, పారా వైద్య సిబ్బంది ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా: బోడ బాలు నాయక్

**టేకులపల్లి - మహా:** ప్రజలలోనే ఉంటూ ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ ప్రజల మన్ననాలు పొందుతూ ఎదురులేని నాయకుడిగా ముందుకి నడిపిస్తున్న గ్రామ ప్రజలు. బోడబాలుపై ప్రేమ అభిమానాలు చూపిస్తున్న గ్రామ ప్రజలు ఎదుటి వారి గుండెల్లో గుబుల్ని పుట్టిస్తున్నాయి. 15 సంవత్సరాలుగా ప్రజలలో మమేకమై మానవసేవే మాధవసేవ అన్న ట్లు ప్రతి ఒక్కరితో నడుచుకున్న విధానమే గ్రామ స్తుల గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తిగా ప్రశంసలు పొందుతున్నాడు. చదువు సంధ్య లేని నాయకుని ఎన్నుకోవడం కంటే చదువుకున్న సంస్కారం కలిగిన సభ్యత కలిగిన వ్యక్తి అయినా బోడాబాలు వైపు గ్రామస్తుల చూపు చూపిస్తుంది. ఆపదలో ఆపద్బాంధవుడుగా కష్టాలలో తోడుగా సుఖాలలో నీడగా మా వెంటే నిలుస్తూ అన్నగా ఆదరిస్తూ మాలో అందరివాడిగా నిలిచిపోయాడని గ్రామ ప్రజలు అంటున్నారు. దమ్ము ధైర్యం కలిగిన యువ నాయకుడి కై మేమందరం నిలుస్తామని గ్రామ యువకులు పూర్తి మద్దతుని తెలుపు తున్నారు. పార్టీలతో సంబంధం లేకుండా వ్యక్తిగ తంగా తనకంటూ ఇమేజ్ సంపాదించుకున్న నాయకుడు




ఇప్పటివరకు గ్రామపంచాయతీలో ఎవరు లేరని అలాంటి యువ నాయకుడి వైపే మేము ఉంటామని గ్రామస్తులు కరాకండిగా తేల్చి చెప్పేస్తున్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

## శబరిమలై పుణ్యక్షేత్రానికి సైకిల్ యాత్ర



**సత్తుపల్లి, మహా:** అయ్యప్ప స్వామి దీక్ష 41 రోజులు అత్యంత నిష్టతో పూర్తి చేసి, సత్తుపల్లి నుంచి శబరిమలై కి సైకిల్ పై యాత్ర చేయడం పరిసర ప్రాంత ప్రజలను ఆకర్షించింది. పట్టణానికి చెందిన బేతిని శేషగిరిరావు ఇప్పటికే 5 సార్లు సైకిల్ యాత్ర చేసి 6వ సారి సోమవారం అయ్యప్ప స్వామి గుడిలో ఇరుముడి ధరించి మిత్రుడు కిష్టారం గ్రామవాసి మొంద్రు క్రాంతి కుమార్ తో కలిసి సైకిల్ యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతోనే ఆరోసారి కూడా సైకిల్ యాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. ఎన్ని విఘ్నాలు ఎదురైనా నిర్విఘ్నంగా ఆరవ సారి సైకిల్ యాత్రను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హరి హరాత్మజ అయ్యప్ప స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు నిర్వహకులు ద్రోణం రాజు మల్లిఖార్జున శర్మ, బొంతు శ్రీను, క్రాంతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐతోనే గ్రామీణాభివృద్ధి సమస్యల పరిష్కారం

- అభివృద్ధి చేశా..మరింత అభివృద్ధికి ప్రోత్సహించండి
- మంజూరైన నిధులు వారి వ్యక్తిగత సొత్తుకాదు
- రాజకీయ పరిపక్వతలేనివారి మాటలు హాస్యాస్పదం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని
- లక్ష్మీదేవిపల్లి మండలంలో కూనంనేని విస్తృత పర్యటన



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులతోనే గ్రామీణాభివృద్ధి సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని అశోక్ నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, సీతారాంపురం, వేపలగడ్డ, లాలుతండా, రేగళ్ల, గ్రామ పంచాయతీలో అయన విస్తృతంగా పర్యటించారు. గ్రామ సెంటర్లలో జరిగిన సమావేశాల్లో అయన మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ప్రజా సమస్యలను ముందస్తుగానే గుర్తించి పరిష్కరించామని ప్రధానంగా వివిధ పథకాల్లో రోడ్లు డ్రైన్లు అంగన్వాడీ పంచాయతీల భవనాలు నిర్మాణాలు పూర్తిచేశామని, మరికొన్ని ప్రతిపాదనలు సిద్ధం చేసి అధికారులకు అందించామన్నారు. ఓట్లకోసం కొందరు వ్యక్తులు ప్రజలను తప్పుదోవపట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, వీరి మాటల్లో రాజకీయ పరిపక్వత లేదన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి నిధులు వారి వ్యక్తిగత సొత్తుకాదని తమ ఇంటి ఖజానానుంచి నిధులు మంజూరు చేయలేదని గుర్తుంచుకోవాలన్నారు. రెండో దఫా గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు సిపిఐని ఆదరించారని, ఇది నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలుకు నిదర్శనమని మూడో దఫాలో లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల్లో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, దీటి లక్ష్మిపతి, దారా శ్రీనివాస్, నూనావత్ గోవిందు, సపావట్ రవి, పరుపర్తి, రాజు, కంటెం సత్యనారాయణ, శేఖర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## పాలన పారదర్శకతకు సీపీఐ(ఎం)కు పట్టం కట్టండి

**సిపిఎం సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి: సీపీఐ(ఎం) నేత పోతినేని**

**కారేపల్లి, మహా:** ప్రతినిత్యం ప్రజల వెంటే ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కు పనిచేస్తున్న సిపిఐఎం గెలిస్తే పంచాయతీ పాలనలో పారదర్శకత అవినీతి రహిత అభివృద్ధి సాధ్యమవుతుందని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. సోమవారం సింగరేణి మండలం చీమలపాడు బాజు మల్లయిగూడెం గ్రామపంచాయతీలలో సిపిఎం విజయాన్ని కాంక్షిస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. సిపిఎం ప్రదర్శనలో గ్రామాలు మారుమోగాయి. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలు, పోడు భూముల సమస్యల పరిష్కారంకు నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తు పేదలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అండగా ఉంటున్న సిపిఐ(ఎం) అభ్యర్థులను ఆదరించాలని కోరారు. ఎర్రజెండాను కాపాడుకోవటం ద్వారానే పేదల పై పాలకుల వివక్షతను ఎండగట్టొచ్చాన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రతినెల రూ.2500 ఇస్తామని, ప్రతి వ్యవసాయ కూలీకి ఏడాది కి రూ. 12 వేల ఇస్తామని, ఆసరా పెన్షన్ రూ. 4 వేలకు పెంచుతామని, పెండింగ్ పోడు భూములన్నింటికీ పట్టాలిస్తామని, గిరిజనేతరుల పోడుకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలైనా వాటిని నిలుపుకోలేదని విమర్శించారు. స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ ను ఓడిస్తేనే వాగ్దానాల అమలు అవుతాయని తెలిపారు. ఇప్పటికైనా చేసిన వాగ్దానాలు అన్నింటిని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వచ్చినప్పుడు సంక్షేమ పథకాలు అంటూ హడావిడి చేస్తుందని రైతు భరోసా ధాన్యం బోనస్ వర్షాలతో నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వకుండా అలసత్వం ప్రదర్శిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి, మెరుగు రమణ మండల నాయకులు యనమనగండ్ల రవి, వల్లపు కొండలరావు, మద్దెల నాగయ్య, బాదావత్ శ్రీను, ఎరిపోతు భద్రయ్య, రాచబంటి పుల్లయ్య, హనుమ, భుక్యా శీను, వాసు, అప్పారావు, షేర్ వెంకటేశ్వర్లు అభ్యర్థులు అజ్మీర జ్యోతి శోభన్ బచ్చలి స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## నన్ను గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా

- బజ్జతండా పంచాయితీలో జోరుగా ప్రచారం
- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వాంకుడోత్ హనుమంతరావు
- ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నిధులతో మరింత అభివృద్ధి చేస్తా



**కారేపల్లి, మహా:** తాను వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ ఆశీర్వాదంతో భజ్యతండాలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తనకు భారీ సంఖ్యలో ఓట్లు వేసి ఆశీర్వదిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వాంకుడోత్ హనుమంతరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని భజ్యతండాలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వాంకుడోత్ హనుమంతరావు తన అనుచరులతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి హనుమంతరావు మాట్లాడుతూ గతంలో భజ్య తండా గ్రామపంచాయతీ అభివృద్ధిలో వెనకబాటుకు గురైందని ఈ పంచాయతీ ఎన్నికలలో తాను విజయం సాధించగానే గ్రామపంచాయతీకి వచ్చే అభివృద్ధి నిధులతో గ్రామంలో సిసి రోడ్లు మురుగు కాలువల నిర్మాణంతోపాటు ఎన్నో పనులు చేపట్టి పూర్తి చేస్తానన్నారు. తాను గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవలు అందించి పని చేస్తానన్నారు. గ్రామ ప్రజలందరి సహకారంతో తాను పోటీలో ఉన్నానని పార్టీలకతీతంగా తనకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తాను తన కుటుంబమంతా మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉండి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవలందిస్తున్నామన్నారు. అందుకే భజ్యతండ ప్రజలు తనను తన ప్యానల్ లో ఉన్న వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మహా పత్రిక
ANN తెలుగు



# రేపే తుది ఘట్టం!

- మూడో విడత పంచాయతీ పోరుకు సర్వం సిద్ధం..
- ఏడు మండలాల్లో 485 మంది సర్పంచ్ అభ్యర్థులు.
- సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా
- సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన భద్రత
- ఓటు వేయనున్న 2.44 లక్షల మంది

**ఖమ్మం బ్యూరో, మహా:** ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల కోలాహలం తుది దశకు చేరుకుంది. ఇప్పటికే రెండు విడతలు విజయవంతంగా పూర్తికాగా.. ఈ నెల 17న జరగనున్న మూడవ విడత ఎన్నికలకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేసింది. ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి తదితర ఏడు మండలాల్లోని గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ.. భారీ బందోబస్తు నడుమ ఓటింగ్ నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. జిల్లాలో మూడవ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం పూర్తి సన్నద్ధమైంది. ఈ నెల 17న ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూర్, సింగరేణి మండలాల పరిధిలో ఓటింగ్ జరగనుంది. ఈ ఏడు మండలాల్లో మొత్తం 191 గ్రామ పంచాయతీలు, 1742 వార్డులు ఉన్నాయి. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం బరిలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను అధికారులు ఖరారు చేశారు. మూడవ విడతలో 22 గ్రామ పంచాయతీలు, 361 వార్డులు ఏకగ్రీవం కావడం గమనార్హం. ఒక గ్రామ పంచాయతీకి, 9 వార్డులకు నామినేషన్లు దాఖలు కాలేదు. మిగిలిన 168 గ్రామ పంచాయతీ స్థానాలకు గాను 485 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా.. 1372 వార్డు స్థానాలకు 3369 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 2091 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయడంతో పాటు.. విధుల్లో పాల్గొనేందుకు 2092 మంది పోలింగ్ అధికారులు, 2637 మంది ఇతర సిబ్బందిని (ఓపీఓ) నియమించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా 31 ప్రాంతాల్లోని 318 కేంద్రాలను సమస్యాత్మక (క్రిటికల్) కేంద్రాలుగా గుర్తించారు. ఆయా కేంద్రాల్లో నిరంతర నిఘా కోసం సీసీ కెమెరాలను అమర్చడంతో పాటు.. వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళిని పర్యవేక్షించనున్నారు. ఈ విడతలో మొత్తం 2,44,283 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 1,18,900 మంది పురుషులు, 1,25,380 మంది మహిళలు, ముగ్గురు ఇతరులు ఉన్నారు. ఓటర్లందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు అధికారులు వెల్లడించారు.

## కూరగాయల ధరలకు రెక్కలు



**భద్రాద్రి బ్యూరో, మహా:** కొత్తగూడెం మార్కెట్లో కూరగాయల ధరలు దడ పుట్టిస్తున్నాయి. ఏం కొనేట్టు లేదు.. ఏం తినేట్టు లేదని మధ్యతరగతి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొంది. రైతు బజార్ కు పోతే కూరగాయ ధరలు గమనిస్తే వామ్మో అనాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రోజు రోజుకూ ధరలు మండిపోతున్నాయి. దీనికి తోడు ప్రయాణ ఖర్చులు భారం అధికం అవుతున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు అన్నింటిపై పడుతున్నాయి. ఇప్పటికే గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. కూరగాయలు, పప్పులు, నూనెలు ఇలా ప్రతి ఒక్కదాని ధరలు పెరగడంతో సామాన్య కుటుంబాలకు పోషణ ఇబ్బందికరంగా మారిందని చెప్పాలి. రోజు కూలీ నాలి చేసికొని బతికే కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతున్నది. ఇంటి అద్దెలు కూడా విపరీతంగా పెంచారు. చికెన్, మటన్ ధరలు కూడా బాగా పెరిగాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రైతు బజార్లో కూరగాయల ధరలు ఈ విధంగా ఉన్నాయి. కిలో టమాట రూ.60, మిర్చి కిలో రూ.70, వంకాయలు కిలో రూ.70, కాకరకాయ కిలో రూ.70, బీరకాయ కిలో రూ.90, చిక్కుడు కిలో రూ.140, క్యారెట్ కిలో రూ.80, బెండకాయ కిలో రూ.90, చామగడ్డ కిలో రూ.70, బీట్రూట్ రూ.70, క్యాబేజీ కిలో రూ.50, గోరుచిక్కుడు కిలో రూ.80 ఇలా తదితర కృగాయల ధరలు రోజురోజుకూ మారుతున్నాయి.

## బీసీ రిజర్వేషన్ల పెంపుదలకు తెలంగాణ ఉద్యమం తరహాలో ముందుకు సాగుతాం



**ఖమ్మం, మహా:** బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని తమ పార్టీ గట్టిగా పోరాడుతున్నదని, ఇందుకోసం ప్రైవేట్ మెంబర్ బిల్లు కూడా ప్రవేశపెట్టడం జరిగిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.అన్ని రంగాలలో వెనుకబడిన బీసీ వర్గాల సంక్షేమం, అభ్యున్నతికి బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన పదేళ్ల పాలనలో చిత్తశుద్ధితో కృషి చేశారని,రిజర్వేషన్స్ పెంపుదలకు కట్టుబడి ఉన్నారన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే 2014 జూన్ 14వ తేదీన చట్టసభల్లో మహిళలు,ఓబీసీలకు 33 శాతం చొప్పున రిజర్వేషన్స్ కల్పించాలని కోరుతూ కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.

## గెలుపొందిన సర్పంచ్‌లకు అభినందనలు



**దమ్మపేట ,మహా:** మండలంలో రెండవ దఫా లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ విజయభేరీ మ్రోగించింది.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు విజయ సధించిన అనంతరం సోమవారం అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ నివాసగృహానికి చేరుకొని ఎమ్మెల్యే ఆశిస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , గెలుపొందిన సర్పంచ్ లను ,వార్డు సభ్యులను సత్కరించి ,అభినందించారు.మొత్తం 31 పంచాయతీ లకు గాను 23 పంచాయతీ లు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందగా ,బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు కేవలం 7 స్థానాలతో సరిపెట్టుకున్నారు. ఒక స్థానాన్ని యం యల్ పార్టీ అభ్యర్థి కైవసం చేసుకున్నారు. కాగా అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పలువురు శుభాభినందనలు తెలిపారు.

## పేరేపల్లి గ్రామపంచాయతీ ని మరింత అభివృద్ధి చేస్తా.. సర్పంచ్ అభ్యర్థి సంతోషి



**కారేపల్లి, మహా:** పేరేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి అజ్మీరా సంతోషి ప్రచారంలో దూసుకుపోయి ముందంజలో ఉన్నారు. పేరేపల్లి గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేరేపల్లి అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకు వెళ్లడానికి సర్పంచ్ అభ్యర్థిగా అజ్మీరా సంతోషి అనే నాకు కత్తెర గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. గ్రామ సమస్యల పరిష్కారం కోసం అవినీతి రహిత సమాజం కోసం, అవినీతి లేని గ్రామ పంచాయతీగా నూతన పాలన అందించేందుకు నాకు అవకాశం ఇవ్వాలని ప్రజలను వేడుకున్నారు. గ్రామంలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని వారి అవసరాల నిమిత్తం త్రాగునీరు, రోడ్లు, వీధి దీపాలు, నూతన డ్రైనేజీ వ్యవసను ఏర్పాటు చేస్తానన్నారు. ఎలాంటి అవినీతి లేకుండా ప్రజలకు ఉపయోగకరంగా ఉండే పనులను, ప్రజల అభీష్టం మేరకే పనులు జరిగే విధంగా ఉంటాయని అన్నారు. పేరేపల్లి గ్రామం ను జిల్లాలోని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దామని అన్నారు. గ్రామపంచాయతీ లో ఎలాంటి అవినీతికి తావు లేకుండా పనిచేస్తానని అన్నారు. గతంలో నా భర్తకు సర్పంచి గా ప్రజలు అవకాశం ఇచ్చారని, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. మరోసారి నాకు అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.

# కాంగ్రెస్ విజయంతోనే గ్రామాల అభివృద్ధి

**కారేపల్లి, మహా :** కాంగ్రెస్ తోనే గ్రామపంచాయతీ అభివృద్ధి సాధ్యమని వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ అన్నారు. సోమవారం కారేపల్లి మండలం లో కాంగ్రెస్ సర్పంచుల అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. విశ్వనాథపల్లి నుండి ప్రారంభమైన ప్రచారం భజ్యా తండా, రావోజీతండా, పేరుపల్లి, గేట్ కారేపల్లి, గంగారం తండా వరకు సాగింది. ఈ సందర్భంగా జరిగిన సభలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కల కాంగ్రెస్ నెరవేర్చిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించే లక్ష్యంతో ధాన్యం మొక్కజొన్న పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు ధాన్యం రైతులకు బోనస్సు అందిస్తూ ప్రోత్సహిస్తుందన్నారు గ్రామాలలో సమస్యల పరిష్కార దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులేస్తుందని దాన్లో భాగంగా సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీలు నిర్మాణం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు, గిరిజన తండాలు అభివృద్ధి చెందుతాయన్నారు. సీఎం రేవంత్రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. మూడో విడత ఎన్నికలలో కూడా వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ గణ విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.



## ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ఖమ్మం



**ఖమ్మం,మహా:** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యం లో వియం బంజారా మండలంలోని పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ సందర్శించారు. బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతిఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు,రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు.

## నూతన సర్పంచును మరియు వార్డు సభ్యులును సన్మానించిన లింగాల కమల్ రాజ్



**చింతకాని, మహా:** తిమ్మినేనిపాలెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ సర్పంచ్ గా కొమ్ము ప్రభు 3వ వార్డు నెంబర్ గా షేక్ మీరాసాహెబ్ 7వ వార్డు నెంబర్ గా గుగ్గిళ్ళ ఆదిలక్ష్మి గెలుపొందినందుకు శాలువాలు కప్పి సన్మానించిన మధిర నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ లింగాల కమల్ రాజు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కొండాపురం భూగర్భ గనిలో 56వ రక్షణ పక్షోత్సవాలు



**మణుగూరు, మహా:** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల సందర్భంగా మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గనిని సోమవారం రక్షణ తనిఖీ బృందం సందర్శించింది. తనకిల్లో ఏరియా జీఎం దుర్గం రామచందర్, రక్షణ తనిఖీ బృందం కన్వీనర్, జీఎం (ఎన్విరాన్మెంట్) బి సైదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గని ప్రాంగణంలో నిర్వహించిన సమావేశానికి ప్రాజెక్టు అధికారి వేణు మాధవ్ అధ్యక్షత వహించి కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ, ప్రమాదాల నివారణకు ప్రతి ఉద్యోగి రక్షణ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. అనంతరం కన్వీనర్ బి సైదులు నేతృత్వంలోని రక్షణ తనిఖీ బృందం గనిలోని పని ప్రదేశాలు, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం, కార్మికులకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించింది. కార్మికులను ప్రశ్నించి వారి రక్షణ అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి కళాకారులు ప్రదర్శించిన రక్షణ నీ బాధ్యత నాటిక అతిథులు, కార్మికులను ఎంతగానో ఆకట్టుకుంది.

## కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురి బహిష్కరణ



**చింతకాని, మాహా:** మధిర నియోజకవర్గంలోసర్పంచ్ ఎన్నికల్లో పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించిన పలు గ్రామాలకు చెందిన పలు కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. దీనిలోని భాగంగా చింతకాని మండలం వందనం గ్రామ కాంగ్రెస్ శాఖ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు పాశం సంజీవ రెడ్డి ఈ బహిష్కరణ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించారు. వందనం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేసి, బీఆర్ఎస్ అభ్యర్థికి అనుకూలంగా ప్రచారం నిర్వహించిన కారణంగా, పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిని తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు తెలిపారు. సోమవారం నుంచే బహిష్కరణకు గురైన వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని, వారిని బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారిగా గుర్తిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని కాంగ్రెస్ పార్టీ ఈ సందర్భంగా గట్టి హెచ్చరిక జారీ చేసింది.

## ముగిసిన గ్రామ "పోరు" ప్రచారం

**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూడో విడత, చివరి దఫా ఎన్నికలకు ప్రచార హోరు ముగిసింది. సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ఎన్నికల నియమాలు వరకు ప్రచారం ముగించారు. ఎన్నికలు జరిగే ఏడు మండలాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం ప్రచారానికి అభ్యర్థులు సిద్ధమయ్యారు. జిల్లాలోని చివరి దశలో జరుగుతున్న ఏడు మండలాలైన ఆళ్లపల్లి, గుండాల, జూలూరుపాడు, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, టేకులపల్లి, ఇల్లెందు మండలాల్లో ఏకగ్రీవాలు, ఉపసం హరణ అనంతరం బరిలో మిగిలిన సర్పంచ్, వార్డు స్థానాలకు బుధవారం ఎన్నికలు జరగనున్నాయి. మూడో విడత ఎన్నికలు జరిగే మండలాల్లో 156 సర్పంచ్ స్థానాలు, 1,340 వార్డులు ఉన్నాయి. అయితే జూలూరుపాడు గ్రామ పంచాయతీ కోర్టు తీర్పు నేపథ్యంలో ఒక పంచాయతీకి ఎన్నికలు జరగడం లేదు. 10 పంచాయతీలు ఏకగ్రీవం కాగా, మిగిలిన 145 జీపీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ విడతలో 224 వార్డులు ఏకగ్రీవం కాగా, 1106 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు.



## మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నూతన సర్పంచ్ ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి కాకా సావిత్రి

**చర్ల, మహా:** మండలపరిధి పూసుగుప్ప గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి కాకా సావిత్రి సో5 మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, భద్రాచల నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావుగారుఆధ్వర్యం లో పంచాయతీరాజ్ శాఖ మాత్యులు దానసరి సీతక్క సమక్షం లో పార్టీ కండువ కప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్పించడం జరిగింది.పూసుగుప్ప గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సర్పంచ్ సావిత్రి తెలిపారు . ఈ కార్యక్రమంలో చర్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పినపాక గ్రామంలో అల్లర్లు

**తల్లాడ, మహా:** తల్లాడ మండల కేంద్రంలో పినపాక గ్రామంలో ఎక్కిరాల నాగేశ్వరావు, వేరు వేరు పదజాలంతో , పార్టీ వాళ్లు తిడుతూ, ఎలక్షన్ అయిపోయేసరికి నీ అంత చూస్తాం రా బండ బూతులు తిడుతూ ఈ ఎలక్షన్ అయిపోయేసరికి నిన్ను చంపేస్తా అంటూ, బెదిరింపులు ఫోన్ కాల్స్, చేస్తూ ఉన్నారు, గుర్రం నాగేశ్వరావు, ఆళ్ల శ్రీను, నరవనేని శ్రీను, గుర్రం శివరాం తేలపుట నాగేశ్వరావు వీళ్ళందరి వల్ల నాకు ప్రాణహాని ఉంది అని ఎకరాల నాగేశ్వరావు మీడియా ముందు స్థానిక పోలీస్ స్టేషన్ ముందు మాట్లాడారు దయచేసి దయవుంచి నాకు న్యాయం చేయగలరని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు,,





## ప్రభుత్వ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

**ఖమ్మం టౌన్,మహా:** వీధి వ్యాపారుల ప్రాంగణం దుకాణాల కేటాయింపు విషయం లో నిజానిజాలు బయట పెట్టాలని, వ్యాపారులకు న్యాయం జరిగేలా చేయడానికి భారతీయ జనతా పార్టీ చేస్తున్న పోరాటాలను వక్రీకరిస్తూ ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు గర్హనీయం అని ఆ పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. వీధి వ్యాపారుల ప్రాంగణం దుకాణాల కేటాయింపు కోసం ఉద్దేశించిన డ్రా వాయిదాపడడం విదితమే... కాగా దుకాణాల కేటాయింపు లో అవకతవకలు జరిగాయని, నిజానిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేస్తూ ఆయన కొద్దిరోజులుగా దుకాణ దారుల పక్షాన పోరాడుతున్నారు. ఈ పోరాటాన్ని మున్సిపల్ కమిషన్ వక్రీకరిస్తూ స్వప్రయోజనాల కోసం వ్యాపారులను రెచ్చగొడుతున్నారని భారతీయ జనతా పార్టీ వారిని ఉద్దేశించేలా వ్యాఖ్యలు చేశారు. దీని వాసుదేవరావు ఖండిస్తూ ఒక ప్రభుత్వ ఉద్యోగి రాజకీయ ప్రకటనలు చేయడం విడ్డూరం అనీ , ప్రజల పన్నుల మీద పనిచేసే ప్రభుత్వ అధికారి ప్రజాప్రతినిధులకు జవాబుదారిగా ఉండాల్సిన బాధ్యత విస్మరించి అలాంటి ప్రకటన చేయడం విడ్డూరం అని ఆయన అన్నారు. 'ప్రజలు అడిగే ప్రశ్నలకు మౌనం పాటించడం గానీ, దాటవేయడం గానీ ప్రజాస్వామ్యానికి విరుద్ధం' అని అన్నారు.



## ట్రస్మా అధ్యక్షుడు పసుపులేటికి సత్కారం

**సత్తుపల్లి, మహా:** ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ ( ట్రస్మా) సత్తుపల్లి డివిజన్ అధ్యకుడిగా రెండవసారి ఎన్నికైన పసుపులేటి నాగేశ్వరావు( విశ్వశాంతి విద్యాలయయం)ను సోమవారం స్థానిక ప్రైవేట్ స్కూల్స్ హెడ్మాస్టర్స్ బృందం సత్కరించింది. ఈ కార్యక్రమంలో వంశీ ( వాణి విద్యాలయం), కిరణ్ ( కేపీఆర్ స్కూల్), శంకర్ ( టాలెంట్ స్కూల్) తదితరులు పాల్గొన్నారు. విద్యాభివృద్ధికి తన సేవలను మరింతగా వినియోగించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఆర్టీసీ ఉద్యోగుల సంఘ నాయకులు ఆనంద్, పాష తదితరులు కూడా నాగేశ్వర రావు ను ఈ సందర్భంగా సత్కరించారు.



## ఉంగరం గుర్తుకు ఓటు వేసి తోట రామారావుని గెలిపించండి

**తల్లాడ, మహా:** మండలంపరిధిలోరామచంద్రాపురం పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం చేపట్టిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ ,సామినేని రామప్పరావు ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట రామారావు తో కలిసి రామచంద్రాపురం గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఇంటింటికి వెళ్లి మీ యొక్క అమ్మోలమైన ఓటు ఉంగరం గుర్తుపై సర్పంచ్ అభ్యర్థితోట రామారావు ని అత్యంత మెజార్టీతో వార్డ్ నెంబర్ గెలిపించాలని గ్రామ ప్రజలను కోరడం జరిగింది.

## గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర






**తల్లాడ మహా:** మండలం రెడ్డిగూడెం(కొడవటిమెట్ల) గ్రామంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు మరియు సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ నాయకత్వంలోనే సుసాధ్యమని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీ మరియు సిపిఎం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మోదుగు నాగేశ్వరావు తో పాటు వార్డు సభ్యులను కూడా మీ అమూల్యమైన ఓటును వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ కార్యకర్తలు మరియు యువత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హమాలీలను కలిసి ఓట్లను అభ్యర్థించిన స్వతంత్ర అభ్యర్థి మెహరాజ్

**తల్లాడ, మహా:** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ మెహరాజ్ (రోబో) సోమవారం తల్లాడలో హమాలీలను కలిసి ఓట్లను అభ్యర్థించారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. తాను ప్రచారంలో దూసుకుపోతుంటే జాతీయ, రాష్ట్ర పార్టీలు ఓర్వలేక పోతున్నాయని, నా గెలుపును ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ఎవరెల్లి కుట్రలు, కుతంత్రాలు పన్నిన గెలుపు నాదేనన్నారు. ఐదు ఆరు నెలల నుండి సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని చెప్పానని, రెండు రోజుల్లో గెలిచి విజయం సాధిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తల్లాడ ప్రజలు ఉన్నారు.

## మా ఊర్లో బస్ స్టాప్ ఏర్పాటు చేయండి

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డి పాలెం గ్రామంలో బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి రెడ్డిపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ సోమవారం వినతిపత్రం అందించారు. తన తల్లిని చూడటానికి రెడ్డిపాలెం వచ్చిన ఆయనను సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాసరెడ్డి వార్డు సభ్యులతో కలిసి తమ గ్రామంలో ఆర్టీసీ బస్సు లు ఆపే విధంగా చూడాలని కోరారు. తక్షణమే స్పందిస్తూ బస్టాప్ ను ఏర్పాటు చేపిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. అనంతరం భద్రాచలం ఆర్టిసి డిపో మేనేజర్ కి వినతి పత్రం అందించారు. మహిళలు కాలేజీ విద్యార్థులు బస్టాప్ ఉండి బస్సులు ఆగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ కృష్ణ, వార్డు సభ్యులు పెద్దిరెడ్డి , గ్రామస్తులు మెండేద్దుల వెంకటేశ్వర రెడ్డి, మేడగం శ్రీనివాసరెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.





## నూతన వార్డ్ మెంబర్లని సత్కరించిన మాజీ జడ్పీటీసీ

**బూర్గంపహాడ్ మహా:** లిబూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామ పంచాయతీలో ఈ నెల 11న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ తరుపున పోటీ చేసి గెలిచిన వరాల రామకృష్ణ, పూజారి శ్రీదేవి ఇద్దరు వార్డు మెంబర్లని బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ , మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు, మాజీ ప్రజ ప్రతి నిదులు, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# కాకర్ల రేవతి విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీ

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్
- ర్యాలీలో గంగారం గ్రామ ప్రజలకు దాసరి మధుమోహన్ రెడ్డి వరాలజల్లు



సత్తుపల్లి, మహా: మూడవ విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారం సోమవారం చివరి రోజు కావడంతో మండల పరిధిలోని గంగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాకర్ల రేవతి విజయాన్ని కాంక్షిస్తూ మండల కాంగ్రెస్ యువ నాయకులు దాసరి మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 600 మందితో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు. మహిళలు సాంప్రదాయ నృత్యాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సహకారం, సొంత నిధులతో గంగారం గ్రామ అభివృద్ధికి దిక్సూచిలా వ్యవహరించే దాసరి కుటుంబం అండతో ఎన్నికల బరిలో దిగిన కాకర్ల రేవతిని (కత్తెర గుర్తు) అఖండ మెజారిటీతో గెలిపించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని గ్రామస్తులను కోరారు. ర్యాలీలో మహిళల నృత్యాలకు ఆకర్షితులైన దాసరి మధు మోహన్ రెడ్డి గంగారం ప్రజలకు వరాల జల్లు కురిపించారు. గ్రామంలో జరుపు



కునే ప్రధాన పండుగలు క్రిస్మస్, సంక్రాంతి, దసరా పండుగలకు తన సొంత నిధులతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గ్రామమంతా సంబరాలు జరుపుకునే కొత్త ఆచారాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ ప్రకటనతో ఆనందం వ్యక్తం చేసిన గంగారం గ్రామస్తులు దాసరి మధు అన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ కమిటీ ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ సుజల రాణి, కాంగ్రెస్ నాయకులు కోలగట్ల చెన్నారావు, కాకర్ల శేషు, కావేటి అప్పారావు, కోటమర్తి రమేష్, జల్లేపల్లి వాసుదేవరావు, కోటమర్తి జవహర్లాల్, కరాటే రమేష్, ఎస్.కే సుభాని అధిక సంఖ్యలో యువకులు, మహిళలు,గ్రామస్తులు పాల్గొన్నారు.





